## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 246 శనివారం, ఏప్రిల్ 5, 2025 ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2




## వామనరావు దంపతుల కేసు.. సర్కార్‌కు సుప్రీంకోర్టు నోటీసులు

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతంరావు

ఈనెల 23న పోలింగ్.. 25 ఫలితాలు



## టీజీపీఎస్సీ... గ్రూప్ 1 నియామకాలకు లైన్ క్లియర్

జీఓ 29 చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

జీఓ 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ సుప్రీంకు గ్రూప్ 1 అభ్యర్థులు

తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసిన వైనం





## సచివాలయంలో అగ్ని ప్రమాదం...
# పరిశీలించిన సీఎం చంద్రబాబు

### సచివాలయంలోని రెండో బ్లాక్‌లో అగ్ని ప్రమాదం
### బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో చెలరేగిన మంటలు
### ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్న సీఎం

ఏపీ సచివాలయంలోని రెండో బ్లాక్‌లో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రెండో బ్లాక్‌లో బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ప్రమాదస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే, ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించారు. అగ్ని ప్రమాదం ఎలా జరిగిందనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలను ముఖ్యమంత్రికి సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా, జీఏడీ సెక్రటరీ ముఖేశ్ కుమార్ మీనా, ఫైర్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్ వివరించారు. ఈ సందర్భంగా ప్రమాదం ద్వారా జరిగిన ఆస్తి నష్టంపై అధికారుల వద్ద సీఎం ఆరా తీసినట్లు తెలుస్తోంది. కాగా, సచివాలయంలోని రెండో బ్లాక్‌లోనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోం మంత్రి వంగలపూడి అనిత, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టూరిజం మంత్రి కందుల దుర్గేశ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేషీలు ఉన్న విషయం తెలిసిందే.

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం..
# ఉన్నతాధికారులతో భట్టి భేటీ

### చెట్ల తొలగింపు పనులను తక్షణం నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు
### ముగ్గురు మంత్రులతో కమిటీని ఏర్పాటు చేసిన ప్రభుత్వం
### భూముల వ్యవహారంపై ఉన్నతాధికారులతో భట్టివిక్రమార్క చర్చ



హైదరాబాద్, ఏప్రిల4 : హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై శుక్రవారం సచివాలయంలో మంత్రుల కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సీఏస్, రెవెన్యూ ,జీహెచ్ఎంసీ,అటవీ ,హెచ్ఎండీఏ ఇతర ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమావేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో నివేదిక తయారీపై సీఎస్ ఫోకస్ పెట్టారు. కంచ గచ్చిబౌలిలో ఎకో పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంకు చెక్ పెట్టడంపై సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోమ శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతి కుమారి, అటవీ,రెవెన్యూ, హెచ్ఎండిఏ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు. శనివారం నుంచి మంత్రుల కమిటీ జేఏసీలతో సంప్రదింపులు జరుపనుంది. ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీం కోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నివేదిక కోసం సీఎస్ కసరత్తు మొదలుపెట్టారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

(మిగతా 2వ పేజీలో)



## దిగ్గజ నటదర్శకుడు మనోజ్‌కుమార్ కన్నుమూత

### ధేశభక్తిని పెంపొందించే చిత్రాలతో పేరు ప్రఖ్యాతులు
### సంతాపం తెలిపిన ప్రధాని మోడీ


ముంబై,ఏప్రిల్4 : మరోతరం అంతరించింది. ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో దేశభక్తిని చాటిన దిగ్గజ బాలీవుడ్ నటుడు, డైరెక్టర్ మనోజ్‌కుమార్(87) కన్నుమూశారు. ఆరోగ్య సమస్యలు, వయోభారంతో ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఉపకార్, రోటీ కపడా ఔర్ మకాన్,

(మిగతా 2వ పేజీలో)

## హెచ్‌సీయూలో జింకలపై కుక్కల దాడులు

జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది: కేటీఆర్





## ఆ మాటలు వద్దు: బంగ్లాకు ప్రధాని మోదీ క్లియర్ కట్ వార్నింగ్

బ్యాంకాక్: భారత్ లోని ఈశాన్య రాష్ట్రాలను ఉద్దేశిస్తూ రెండు రోజుల క్రితం బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ చీఫ్ అడ్వైజర్ మహ్మద్ యూనస్ చేసిన వ్యాఖ్యలకు ప్రధాని నరేంద్ర మోదీ క్లియర్ కట్ వార్నింగ్ ఇచ్చారు. ఈరోజు(శుక్రవారం) థాయ్ లాండ్ రాజధాని బ్యాంకాక్ వేదికగా జరిగిన బిమ్ స్టెక్ సమ్మిట్ కు విదేశాంగ మంత్రి జైశంకర్, జాతీయ సెక్యూరిటీ అడ్వైజర్ అజిత్ దోవల్ తో కలిసి హాజరైన ప్రధాని మోదీ.. బంగ్లాదేశ్ చీఫ్ అడ్వైజర్ మహ్మద్ యూనస్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూనస్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన మోదీ.. ఆ తరహా వ్యాఖ్యలు మంచిది కాదంటూ సుతిమెత్తగా మందలించారు. 'భారత్ కు సంబంధించి

(మిగతా 2వ పేజీలో)

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం.





## 2025 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా

జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 4ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (ఇకక్ ) మరియు హెల్త్ ఇన్స్ట్రక్షన్ కమిటీ 2025 ఏప్రిల్ 7 8 తేదీలలో చింతలపూడిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హైబ్రిడ్ మోడ్‌లో "ఆరోగ్యకరమైన రేపటి కోసం యువతను శక్తివంతం చేయడం" అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నాయని మీకు తెలియజేయడానికి ఆనందిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి శ్రీనివాసరావు తెలిపారుఈ వర్క్‌షాప్ యువతకు కీలకమైన ఆరోగ్య సవాళ్లు, మానసిక శ్రేయస్సు, ఫిట్‌నెస్, పోషకాహారం మరియు డిజిటల్ ఆరోగ్య అక్షరాస్యతపై అంతర్దృష్టులను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ సందర్భంగా వర్క్ షాప్ బ్రోచర్ ను కళాశాల ప్రిన్సిపల్ ఆవిష్కరించారు.ఎవరు హాజరు కావచ్చువిద్యార్థులు, అధ్యాపకులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు మరియు ఔత్సాహికులుఎందుకు హాజరు కావాలి ప్రపంచ ప్రఖ్యాత ఆరోగ్య నిపుణుల నుండి అంతర్దృష్టులను పొందండి మానసిక ఆరోగ్యం, పోషకాహారం మరియు శ్రేయస్సుపై మీ జ్ఞానాన్ని పెంచుకోండి ప్రపంచవ్యాప్తంగా నిపుణులు మరియు విద్యార్థులతో అర్థవంతమైన చర్చలలో పాల్గొనండి వర్క్‌షాప్ ముఖ్యాంశాలు: 1వ రోజు: మానసిక ఆరోగ్య అవగాహన, పోషకాహారం %ు% యువత దృక్పథాలు 2వ రోజు: ప్రపంచ ఆరోగ్య సవాళ్లు, ప్రథమ చికిత్స శిక్షణ భవిష్యత్తు రోడ్‌మ్యాప్‌లు



## ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

జనసముద్రం న్యూస్ రెంటచింతల, ఏప్రిల్ 4.

రెంటచింతల మండలం, మల్లవరం గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ దైవిక కార్యక్రమానికి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భూమి పూజ చేసి, ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి పార్టీ పెద్దలను అడిగి తెలుసుకు న్నారు. గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా పార్టీ నాయకులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెంటచింతల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నియోజకవర్గం అభివృద్ధికి జూలకంటి ప్రత్యేక పూజలు

జన సముద్రం న్యూస్ రెంటచింతల, ఏప్రిల్ 4.రెంటచింతల మండలం, తుమృకోట శివారు గ్రామమైన కొత్తగంగరాజుపల్లి గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ , పెద్దమ్మ తల్లి అమ్మవార్ల దేవాలయాల ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం కన్నుల పండుగగా సాగింది. ఈ ప్రతిష్ట మహోత్సవాల్లో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాచర్ల నియోజకవర్గం సర్వతో ముఖాభివృద్ధి జరగాలని అమ్మవార్లకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని , అన్నప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రెంటచింతల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఏపీలో నేడో, రేపో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఏప్రిల్ 4 జన సముద్రం న్యూస్

అమరావతి :-ఏపీ రాష్ట్రంలో ఒకటి, రెండు రోజుల్లో భారీఎత్తున ఐఏఎస్ అధికారుల బదిలీలు జరగనున్నాయి. దాదాపు 10 మంది కలెక్టర్లకు స్థానచలనం కలిగే అవకాశముంది. అందులో 8 మంది వరకూ కోస్తా జిల్లాల కలెక్టర్లే ఉండనున్నారని, ఉత్తరాంధ్రలోని ఓ జిల్లా, ఉభయ గోదావరి, దక్షిణ కోస్తా జిల్లాల్లోని నలుగురైదుగురు కలెక్టర్లు బదిలీ అవుతారని సమాచారం. వీరితోపాటు క్రియాశీలకంగా వ్యవహరించని, వివాదాస్పదం అవుతున్న కొందరు సీనియర్ అధికారులనూ ప్రభుత్వం బదిలీ చేయనుంది.

# మాచర్లలో ఏప్రిల్ 8 నుంచి రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ మెగా క్రికెట్ టోర్నమెంట్.

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ.



జనసముద్రం న్యూస్ మాచర్ల, ఏప్రిల్ 04.

మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలో ఏప్రిల్ నెలలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గంలో యువ క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు స్థానిక ఎస్ కేబీఆర్ గవర్నమెంట్ కాలేజీ గ్రౌండ్ నందు ఈనెల 8వ తేదీ నుండి రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ మెగా క్రికెట్ టోర్నమెంటును నిర్వహించబడును. మెగా క్రికెట్ టోర్నమెంట్ ను జూలకంటి గౌతమ్ రెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి, జూలకంటి చిరంజీవి రెడ్డి, బోయ వెంకటరామి రెడ్డి, దుర్గెంపూడి శశి భూషన్ రెడ్డి, వార్ల ఆధ్వర్యంలో ది. 08-04-2025 నుండి ప్రారంభించ బడును.వేదిక : ఎస్ కే బి ఆర్. గవర్నమెంట్ కాలేజి నందు, మాచర్ల, పల్నాడు జిల్లా.మెదటి బహుమతి 50,116/- ంషీల్డ్. (స్పాన్సర్:జూలకంటి గౌతమ్ రెడ్డి.)రెండవ బహుమతి : 30,116/- ం షీల్డ్. (స్పాన్సర్:జూలకంటి అక్కి రెడ్డి).మూడవ బహుమతి: 20,116/- ం షీల్డ్, (స్పాన్సర్: దుర్జెంపూడి శశి భూషన్ రెడ్డి, మరియు బోయ వెంకటరామి రెడ్డి). మ్యాన్ ఆఫ్ ది సిరీస్ : 3,116/- ం షీల్డ్. (స్పాన్సర్: జూలకంటి చిరంజీవి రెడ్డి).బెస్ట్ బ్యాట్స్ మెన్: 2,116/- ం షీల్డ్, (స్పాన్సర్: శ్రీ గోగుల వెంకటరామి రెడ్డి).బెస్ట్ బౌలర్: 2,116/- ం షీల్డ్, స్పాన్సర్:(పంగులూరి పుల్లయ్య). ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, షీల్డ్, (స్పాన్సర్: మద్దిగపు చిన్న వె0టరామి రెడ్డి, మద్దిగపు శ్రీనివాసరెడ్డి (పెద్ద బుల్లి), ఎంట్రి ఆఖరు తేది 07-04-2025 సాయంత్ర 5:00గం॥ లోపు నమోదు చేసుకో వలెను. డ్రాతీయు తీయు తేది : 07-04-2025 సాయంత్ర 6:00గం॥ ఎస్ కే బి ఆర్. కాలేజి గ్రౌండ్ నందు ఫైనల్ మ్యాచ్ తేది 18-04-2025 ఉదయం 10:00 గం॥ నిర్వహించ బడును.టెన్నిస్ బాల్ : 100రూ? కమిటి వారి వద్దనే తీసుకోనవలెను.ఎంట్రి ఫీజ్ 1000/- లి ప్రతి మ్యాచ్ 10 ఓవర్లు, మొదటి రెండు ఓవర్లు పవర్ ప్లే.హాట్రిక్ వికెట్లు తీసిన వారికి, హాట్రిక్ సిక్సు కొట్టిన వారికి ప్రత్యేక బహుమతి కలదు.ప్రతి జట్టు మ్యాచ్ సమయానికి అరగంట లోపే గ్రౌండ్ కి రావలెను. తుది నిర్ణయం కమిటీ వారిదే.ఆసక్తి గల క్రీడాకారులు, తమ టీముకి సంబంధించిన 15 మంది సభ్యుల ఆధార్ నెంబర్లతో టోర్నమెంట్ ఆర్గనైజర్స్ ని సంప్రదించగలరు.కె.సాయినాథ్‌సెల్:8121413772యు.శివనాగరాజుసెల్: 9640282299.


# కంప్యూటర్ ఆపరేటర్ పెంచలయ్య, AVR స్కూల్ యాజమాన్యం పై ఫోక్సో యాక్ట్ కేసు నమోదు చేయాలి

### RSF రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్.




అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ న్యూస్ ఏప్రిల్ 4 జన సముద్రం న్యూస్

ఉమ్మడి కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం లోని బద్వేలులో %ూాం=% స్కూల్ లో ఆరో తరగతి చదువుతున్నటువంటి యువతిపై అసభ్యంగా ప్రవర్తించినటువంటి కంప్యూటర్ ఆపరేటర్ పెంచలయ్య మరియు AVR స్కూల్ యాజమాన్యం పై ఫోక్సో యాక్ట్ కేసు నమోదు చేయాలని RSF రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లా బద్వేల్ పట్టణంలో వున్నా AVR విద్యాసంస్థలో చదువు తున్న 6వ తరగతి చదువు తున్న విద్యార్థి పై అసభ్యకరంగా అదే పాఠశాలలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ పెంచలయ్య ప్రవర్తించారని, వారం రోజుల క్రితం బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో నాలుగో తరగతి విద్యార్థులపై ఆ పాఠశాలలో పనిచేస్తున్న అన్వర్ లైంగిక వేధింపుల ఘటన మరువక మునుపే మరో ఘటన చోటు చేసుకోవడం బాధాకరమన్నారు జిల్లా విద్యాశాఖ అధికారులు మామూళ్ల మత్తులో పడి విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు ఈ రెండు ఘటనల పైన విచారణ జరపాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కాసుల కక్కుర్తి పడి ప్రభుత్వ నిబంధనలు ఏమాత్రం పాటించక పోయినా, జీవో నెంబర్ 1, 42 తుంగలోకి తొక్కి ఇష్టారాజ్యంగా వ్యాపారం చేయడమే కాకుండా, విద్యార్థినిల జీవితాలతో ఆడుకుంటున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని జిల్లా విద్యాశాఖ అధికారులు సమాధానం చెప్పాలని, బద్వేల్ పట్టణంలో జరిగిన ఈ రెండు ఘటనలకు బాధ్యత వహిస్తూ ఎంఈఓ ను, డిప్యూటీ డిఈఓ లను సస్పెండ్ చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డిఎం ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు..



## వాట్సాప్ లోనే టెన్త్, ఇంటర్ ఫలితాలు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఏప్రిల్ 4 జనసముద్రం న్యూస్ ఏపీలో జరిగినటువంటి పదో తరగతి పరీక్షలు మరియు ఇంటర్మీడియట్ రిజల్ట్స్ వచ్చిన నిమిషాల వ్యవధిలోనే సెల్ఫోన్ కు మార్కుల జాబితాఇప్పటికే విద్యార్థుల, తల్లిదండ్రుల ఫోన్ నంబర్లు సేకరించిన అధికారులు వాట్సప్ సందేశం ఆలస్యంగా వస్తే ఆన్ లైన్ లో చూసుకునే వెసులబాటు రాష్ట్రవ్యాప్తంగా 25 కేంద్రాల్లో కొనసాగుతున్న ఇంటర్ మూల్యాంకనం ఏప్రిల్ మూడో వారంలో ఇంటర్ ఫలితాల విడుదలకు సన్నాహాల. నెలాఖరుకు 10 ఫలితాలు విడుదల...





## వేసవిలో తాగునీటి ఎద్దడిపై జూలకంటి సమీక్ష..!

### తాగునీటి సమస్య పై స్పందించకుంటే ఊరుకోను..! ... ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 4, వెల్దుర్తి .మాచర్ల నియోజకవర్గ పరిధిలో ఎటువంటి తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఐదు మండలాల ఎస్ డబ్లూవోలతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవి కాలం దృష్ట్యా ప్రతి గ్రామంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా కట్టుదిట్టమైన చర్యలు ఆయన తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల్లోని నీటి మోటర్లుకు ఎటువంటి విద్యుత్ అంతరాయం, మరమత్తులు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. తాగునీటి సరఫరా విషయంలో ఎటు వంటి అడ్డంకులు ఉన్నా.. ఏ సమయంలోనైనా నేరుగా తనకు కాల్ చేసి, సంప్రదించాలని స్పష్టం చేశారు. త్వరలో రూరల్ డ్రింకింగ్ వాటర్ సరఫరాకు జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.1200 కోట్ల రూపాయల నిధులను కేటాయించడం జరిగిందన్నారు. త్వరలో మారుమూల గ్రామాలు, తండాలలో సైతం కుళాయిల ద్వారా రక్షిత మంచి నీటిని అందించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే జూలకంటి వెల్లడించారు.

## రాయచోటి, మదనపల్లి రోడ్డులో బైక్ పై స్టంట్ చేసిన ఇద్దరు యువకులపై కేసు నమోదు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్ ఏప్రిల్ 4 జనసముద్రం న్యూస్




అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు.. నిన్నటి దినం సాయంత్రం రాయచోటి మదనపల్లి రోడ్డులో స్కూటీపై వేగంగా, నిర్లక్ష్యంగా స్టంట్ లు చేసిన ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. మరియు డ్రైవింగ్ లైసెన్సు లేని యువకులకు బండిని ఇచ్చిన యజమానిని కూడా ముద్దాయిగా చేర్చడం జరిగింది... కావున ప్రజలందరికీ పోలీసు శాఖ తరఫున విజ్ఞప్తి ఏమనగా.. తమ పిల్లలకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎవరూ కూడా ఎలాంటి బైక్స్ ఇవ్వకండి. వారు అతి వేగంగా ప్రయాణించి ఏదైనా జరిగిన ఎడల అది ఆ తల్లిదండ్రులకే బాధను కలిగిస్తుంది... దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్త వహించవలసిందిగా, బాధ్యతగల తల్లిదండ్రులుగా, పిల్లల భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, రాయచోటి పట్టణ సీఐ, బి.వి.చలపతి ఓ ప్రకటనలో తెలియజేశారు...



## పేద ప్రజల సమస్యల పరిష్కారమే మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లక్ష్యం

### లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనుముల మదన్మోహన్

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 4 ప్రజా సమస్యలను తీర్చడంలో పేద ప్రజల వైపే మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దేయమని లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనుముల మదన్ మోహన్ తెలిపారు. లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో వివిధ గ్రామాల ప్రజల సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే అధికారుల తో మాట్లాడి సమస్యలు పరిష్కరించడం జరిగిందిని తెలిపారు. ప్రజాసమస్యలు పరిష్కరించడం లో కూటమి ప్రభుత్వం పెద్దపీట వెస్తుందని గ్రామాభివృద్ధి చేయడమే ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రస్తుత వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా అనేక గ్రామాల్లో ఇప్పటికే త్రాగునీటి బోర్లు రాష్ట్ర రవాణా, యువజన %ు% క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంపాల్ రెడ్డి మరియు అతని సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సొంత నిధులతో వేపించారని ఇంకా కొన్ని గ్రామాలలో తాగునీటి సమస్య ఉన్నందున నీటి టాంకర్ల ద్వారా తాగు నీటిని సరఫరా చేయడం జరుగుతుంది అని తెలియజేశారు . గతంలో గ్రామాల అభివృద్ధి నోచుకోక ఎంతో వెనుకబడి ఉన్నాయిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల కాలంలోనే గ్రామాల్లో సిమెంట్ రోడ్డు చేసి ఆదర్శ గ్రామాల అభివృద్ధి చేసే కృషి చేయడం జరుగుతుంది యనుముల మదన్మోహన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో వ్యక్తి మృతి.

జనసముద్రం న్యూస్ టీ నర్సాపురం 4 ఏలూరు జిల్లా టీ, నర్సాపురం మండలం జగ్గవరం గ్రామానికి చెందిన కొక్కుల సోమేశ్వరరావు వయసు సుమారు(60) అనే వ్యక్తి గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు తన భార్యను వెంటబెట్టుకొని జగ్గవరం నుండి ఏలూరు డిపోకు చెందిన ఏపీఎస్ ఆర్టీసీ ఏపీ 16 జెడ్ 0031 బస్సులో హాస్పటల్ కి బయలుదేరారు మార్గమధ్యంలో రాజు పోతేపల్లి సెంటర్ వద్దకు వచ్చిన తర్వాత ఒక్కసారిగా గుండెపోటు రావడంతో బస్సులో అక్కడికక్కడే మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు.



## విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ ఆదేశాల మేరకు

జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 4ముందు చూపుతో ఇంటర్మీడియట్ విద్యార్థుల కు వేసవి సెలవులలో సమయం వృధా కాకుండా వచ్చే విద్యా సంవత్సరం నకు ముందే బుక్స్ ఆయా కాలేజిలకు పంపించి విద్యార్థులకు అందించాలి అనే ఆలోచన మేరకు గౌరవ శాసన సభ్యుల ద్వారా కాలేజీ విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాలేజీ ప్రిన్సిపాల్, భోధనాధ్యపక సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ డి ఎఫ్ ఓ ఆకస్మిక పరిశీలన



ముక్కా వారి పల్లె జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 04 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చెన్నై-హైదరాబాద్ జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె నుండి జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు ముక్కావారిపల్లె అరుంధతి వాడ సమీపంలోని ప్రముఖ కాంట్రాక్టర్ సొంత పొలం రిజిస్టర్డ్ పొలంలోని సారా కారు మొద్దులను బాగా పరిచయమున్న మొద్దుల ద్వారా బొగ్గును తయారు చేసుకొను వ్యాపారి కి వెంకట్ రెడ్డి అను వ్యాపారికి మొద్దుల తో బొగ్గును తయారు చేసుకోను వ్యాపారి వెంకటరెడ్డి సరకారు చెట్లను మొద్దులుగా తయారు చేసి బొగ్గు కొరకు ఎగుమతి చేయుటకు నిలువ ఉంచిన సారకారు మొద్దులను సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ సుబ్బరాజ్ ఐ.ఎఫ్.ఎస్ వారు పరిశీలించారు మొద్దులు ఓనర్ వెంకటరెడ్డి సంబంధిత ఆధారాలను చూపించి ఇలాగే ప్రైవేటు భూముల రైతులతో మాట్లాడుకుని రైతుల సొంత పొలాలలోని చెట్లను తొలగించి వాటిని మొద్దులుగా తయారు చేసి బొగ్గు కొరకు ఎగుమతి చేస్తాం అని గౌరవప్రదంగా సమాధానం అందించిన మొద్దుల ఓనర్ వెంకటరెడ్డి సబ్ డివిజనల్ ఫారెస్టర్ ఆఫీసర్ సుబ్బరాజ్ వారి బృందంతో కలిసి మొద్దుల ఓనర్ వెంకట్రెడ్డి తో ప్రైవేటు భూములలో మాత్రమే మీ వ్యాపారాలను కొనసాగించాలని ప్రభుత్వ సంబంధిత భూములలో మొద్దులను వ్యాపారం చేయరాదని సబ్ డివిజనల్ ఫారెస్టర్ అధికారి సుబ్బరాజ్ మరియు వారి బృందం ప్రత్యేకంగా తెలిపారు.



## ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్బంగా

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి లింగపాలెం మండలం ఏప్రిల్ 4

లింగపాలెం మండలం వేములపల్లి గ్రామం లో క్రికెట్ (టెన్నిస్ ) టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది,అందులో భాగంగా గౌరవ శాసన సభ్యుల వారి చేతుల మీదుగా టోర్నమెంట్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో లింగపాలెం మండల అధ్యక్షులు గరిమెళ్ల. చలపతి, నత్తా నాగేంద్ర మరియు యువత పాల్గొన్నారు.





## వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న కోటి రూపాయల అక్రమ మద్యం ధ్వంసం

జనసముద్రం న్యూస్ మచిలీపట్నం ప్రతినిధి. ఏప్రిల్.04.

అక్రమ మద్యం 15000 సీసాలను ధ్వంసం చేసిన కృష్ణాజిల్లా పోలీసులు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో పోలీసులకు పట్టుబడ్డ మద్యం సీసాలను శుక్రవారం మచిలీపట్నం పోలీస్ కార్యాలయంలో రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేశారు.ఈ కార్యక్రమం కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు పర్యవేక్షణలో జరిగింది. కృష్ణాజిల్లాలో ధ్వంసం చేసిన మద్యం విలువ దాదాపు కోటి రూపాయలు విలువ ఉంటుందని అంచనా

# నీటి సమస్య,వీధి లైట్లును ఏర్పాటు చేయండి

### భాజపా జిల్లా నాయకులు:జయరాం



ఎన్ పి కుంట,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 04:-

నంబుల పూలకుంట మండలం మేకల చెరువు గ్రామ పంచాయతీ నందు మేకల చెరువు హరిజనవాడ లో నీటి సమస్య మరియు వీధి లైట్లుకు సంబంధించిన విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ సత్య సాయి జిల్లా సమాచార చట్ట హక్కు కన్వీనర్ జయరాములు గ్రామ సెక్రటరీ ధనుంజయ దృష్టికి తీసుకెళ్లి వారితో మాట్లాడుతూ పంచాయతీ వాటర్ ట్యాంక్ కు మరమ్మతులు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని,గ్రామ సచివాలయానికి కేవలం నూరు అడుగుల దూరంలో ఉన్న ఈ గ్రామానికి తగిన వసతులు లేకపొవడం సరికాదని,కనీసం ఇక్కడ ఉన్నటువంటి గ్రామ సర్పంచ్ మరియు గ్రామ సెక్రటరీగా ఈ నీటి సమస్యను పట్టించుకోకపోవడం ఎంత వరకు సమంజసం అన్నారు.అలాగే నిరుపేద కుటుంబాలు దాదాపు 60 కుటుంబాలు పైగా ఉన్న వారందరూ మేకలు,గొర్రెలు, మెపుకొని కూలి పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారని మూగ జీవాలు అయిన పశువులకు కూడా నీటి తొట్టెలు లేక పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఉన్న ఒక నీటి ట్యాంకర్ కూడా కుళాయిలు లేక నీరు వృధాగా వెళ్తున్నాయని,పంచాయతీలో అన్ని గ్రామాలలో కనీసం అరో,కారో వీధి లైట్లు ఉన్నాయని ఈ గ్రామంలో ఒక వీధి లైట్ లేకపొవడం దౌర్భాగ్యం అని దళితులంటే అంత చులకనా అని వీటిపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టి సమస్యలకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయాలు అన్నీ విన్న తర్వాత గ్రామ సెక్రటరీ 4 నాలుగు రోజులలో అన్ని సమస్యలు పూర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.పల్లె ప్రాంతాల్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు నిరవేర్చి ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ప్రధాని నరేంద్ర మోడీ కి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి స్థానిక కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ అన్నకు మంచి పేరు తేవాలన్నారు.ఇందులో భాగంగానే నియోజకవర్గంలో ఏ సమావేశానికి వెళ్లిన మన శాసన సభ్యులు కుందికుంట ప్రసాద్ అన్న దళిత వాడలలో స్మశాన వాటిక,నీటి సమస్య,వీధి లైట్లు తదితర సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలని చెప్పిన విషయాలను గుర్తు చేశారు.కూటమి నాయకులు రామచంద్ర, కదిరప్ప,రమణ పాల్గొన్నారు.

# శ్రీరామనవమి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి..

### ఎడ్లబండ్ల పోటీల నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

### కరావులపల్లి వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 04:-ఈనెల 6న (ఆదివారం) శ్రీరామనవమి వేడుకలను ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ వి.రత్న సూచించారు .నవమి వేడుకల సందర్భంగా ఆనవాయితీగా నిర్వహించే ఎడ్ల బండ్ల పోటీల నిర్వాహకులు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ సూచించారు.శుక్రవారం గోరంట్ల మండలంలోని కరావుల పల్లి తండా సమీపంలోని రామాలయం వద్ద నిర్వహించే ఎడ్లబండ్ల పోటీల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ వి.రత్న పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు,రెవిన్యూ అధికారులతో కలసి పరిశీలించారు.ఈ వేడుకలకు మహారాష్ట్ర మంత్రి సంజయ్ రాథోడ్ హాజరవుతుండడంతో, పర్యటన సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.ఎడ్లబండ్ల పోటీలు జరిగే ప్రాంతంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు ఏర్పాట్లు చేసుకోవాలని నిర్వాహకులకు ఎస్పీ సూచించారు.జిల్లావ్యాప్తంగా ఇటువంటి పోటీలు నిర్వహించే నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.జిల్లాలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని,ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులు,సిబ్బందికి ఎస్పీ ఆదేశించారు.ఈ పండుగను జిల్లా ప్రజలందరూ ప్రశాంతంగా, భక్తి భావంతో జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు.ఎస్పీ వెంట డీఎస్పీలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, గోరంట్ల తాసిల్దార్,ఎస్ బి సి ఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, గోరంట్ల సిఐ శేఖర్ లు ఉన్నారు.

# వై ఎస్ షర్మిల రెడ్డి నీ కలిసిన కైపు వెంకటకృష్ణారెడ్డి

దర్శి ఏప్రిల్ 4 జన సముద్రం:విజయవాడ సెంట్రల్ పార్టీ కార్యాలయంలో వైఎస్ షర్మిల రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చైర్మన్ అలాగే దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కైపు వెంకట కృష్ణారెడ్డిఈనెల 14వ తారీఖున తాళ్లూరు మండలం గుంటి గంగమ్మ తిరునాళ్లకు ఆహ్వానించడం జరిగింది అందుకుగాను సానుకూలంగా స్పందించారు దర్శి నియోజకవర్గంలో వలస భవన నిర్మాణ కార్మికుల గురించి వివరించడం జరిగింది అలాగే గత నెల 22వ తారీఖున ఢిల్లీలో జరిగిన కార్యవర్గం సమావేశం గురించి వివరించడం జరిగింది నియోజకవర్గంలో తాగునీటి మరుయు సాగు నీటి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించడం జరిగింది కూటమి ప్రభుత్వం నియోజకవర్గంలో చేస్తున్న మట్టి ఇసుక దోపిడీ గురించి తెలియజేయడం జరిగింది దొనకొండ ఇండస్ట్రియల్ కారిడార్ గురించి ఒక కార్య చరణ నిర్వహించాలని తెలియజేయడం జరిగిందిఅలాగే దర్శి మండలంలో ఆగిపోయిన ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ విషయము మరియు తాళ్లూరు మండలంలో మొగలిగుండ రిజర్వాయర్ గురించి త్వరలో చేపట్టబోయే కార్యచరణ గురించి వివరించడం జరిగిందిదర్శి నియోజకవర్గం అభివృద్ధిలో కుంటి బడిందని మీ సూచనలతో నియోజకవర్గంలో త్వరలో పెద్ద కార్యచరణ నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది అలాగే పార్టీ బలోపేతంలో భాగంగా వైసిపి క్రిస్టియన్ సెల్ నాయకుడని పార్టీలో ఆహ్వానించడం జరిగింది





## దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

పుట్టపర్తి,జన సముద్రం,ఏప్రిల్ 04:- దివ్యాంగులనే భావనను పక్కన పెట్టి ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని దివ్యాంగు విద్యార్థులకు కలెక్టర్ టీఎస్ చేతన్ సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్వయం ఉపాధి పథకం క్రింద (ఆవుల,గొర్రెల పెంపకం,జనరల్ స్టోర్,ఫోటో స్టూడియో మరియు బేకరీ ఇతరములు)జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ మరియు ఆంధ్ర ప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ ద్వారా 17 మంది విభిన్న ప్రతి భావంతులకు రూ.38.50/- (ముప్పై ఎనిమిది లక్షల యాభై వేల రూపాయలు) విలువ గల రుణాలు,డిగ్రీ మరియు ఇతర వృత్తి విద్య కోర్సులు అభ్యసిస్తున్న 15 మంది విభిన్న ప్రతిభావంతుల విద్యార్థి విద్యార్థినిలకు ల్యాప్ ట్యాప్ మరియు 13 మంది బధిరులకు టచ్ ఫోన్లు టీ.ఎస్.చేతన్ కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్,శ్రీ సత్యసాయి జిల్లా వారి చేతులు మీదుగా విభిన్న ప్రతి భావంతులకు మొత్తం నలభై ఏడు లక్షల విలువ గల రుణాలు మరియు ఉపకరణాలు అందచేయడం జరిగినది,ఒక్క ల్యాప్ టాప్ విలువ రూ.50 వేలు ఉంటుందని వీటిలో చూపు లేని వారు సైతం వినియోగించేలా సాఫ్ట్వేర్ రూపొందించి ఉందన్నారు. జాగ్రత్తగా వినియోగించుకుని చదువులలో అందరికంటే ముందంజలో నిలవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, బీ.వినోద్,సహాయ సంచాలకులు,విభిన్న ప్రతిభావంతుల,హిజ్రా మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.



## చింతలపూడి ఐ ఎన్ టి ఎస్ ఓ టాలెంట్ పరీక్షలో ర్యాంకులను సాధించిన విద్యార్థులను సన్మానించిన శ్రీ చైతన్య విద్యాసంస్థల సిబ్బంది.

జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 4 ఐ.ఎన్.టి.ఎస్.ఓ సెకండ్ లెవెల్ లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు:-శ్రీ చైతన్య విద్యార్థులు ఐ.ఎన్.టి.ఎస్.ఓ సెకండ్ లెవెల్ లో విశిష్ట ప్రతిభ కనపరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ టి.సురేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులలో 249 మంది వివిధ విభాగాల్లో అత్యున్నత ప్రతిభ కనపరచారని దానిలో భాగంగా ఒకరు మొదటి బహుమతి సయ్యద్ జోయా మాన్హా,ఇద్దరు రెండవ బహుమతి, ముగ్గురు మూడవ బహుమతి, నలుగురు నాలుగవ బహుమతి,నలుగురు ఐదవ బహుమతి, 8 మంది స్పెషల్ ప్రైజ్ ను, 93 మంది కన్సోలేషన్ బహుమతి, 26 మంది గోల్డ్ మెడల్, 108 మంది గోల్డ్ మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్ సాధించి విజయకేతనం ఎగరవేశారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్.ఐ ఉదయ భాస్కర్ మాట్లాడుతూ శ్రీ చైతన్యాలో అందించే ప్రత్యేక శిక్షణ వలన మాత్రమే విద్యార్థులు ఇంతటి ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు.చివరిగా బహుమతులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు..ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్స్ ఏ.జీ.ఎం పార్థసారథి ,ఆర్.ఐ ఉదయభాస్కర్, కో-ఆర్డినేటర్.వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీ.సురేష్, ఏ.వో శ్రీ .రవీంద్ర, డీన్ .మధు బాబు, ప్రైమరీ ఇన్చార్జ్ ఝాన్సీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పియం సూర్య ఘర్ పథకంపై జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ యూనిట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యం

**జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి**

**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో మినీ గోకులంలో,ఫారం పాండ్స్, పశువులకు నీటి తొట్టెల నిర్మాణం పనులు చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 04:పియం సూర్య ఘర్ పథకంపైప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ యూనిట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యం గా ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని కోర్టు హాలు నందు నియోజకవర్గాల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పియం సూర్య ఘర్ పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. ఎస్సి,ఎస్టి లబ్దిదారులకు కేంద్ర ప్రభుత్వం 60 వేల రూ.లు,రాష్ట్ర ప్రభుత్వం 55 వేల రూ.లను సబ్సిడీగా అందించి నూరు శాతం ఉచితంగా అందిస్తుందని తెలిపారు.వారి అవసరాలకు వినియోగించు కోగా మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు అందిస్తే యూనిట్ కు 2రూ.ల 90 పైసలు వంతున చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రస్తుతం ఎస్టి,ఎస్సిలకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని,ఈ పథకం అమలుతో వారికి మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు.అదే బిసి వర్గాలకు అయితే 2 కిలో వాట్ కు కేంద్రం 60 వేల రూ.లు, రాష్ట్ర ప్రభుత్వం 20 వేలు అందించనుండగా మరో 35 వేల రూ.లను లబ్దిదారులు బ్యాంకు ద్వారా రుణం పొంది 5ఏళ్ళ కాలపరిమితితో తిరిగి చెల్లించ వచ్చని అన్నారు.అన్ని నియోజకవర్గాల విజన్ ప్రణాళికలు మీ విజన్ ప్రణాళికలో భూగర్భజలాలు, వ్యవసాయం మరియు ఉద్యానవన వివరాల జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ విజన్ ప్రణాళిక కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రతి నియోజకవర్గానికి 5 మంది సభ్యులను మరియు జిల్లా స్థాయి 5 మంది సభ్యులను ఎంపిక చేయడానికి నియోజకవర్గ విజన్ ప్రణాళిక కమిటీ నెంబర్లుగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.అన్ని విషయాలలో పరిజ్ఞానం ఉన్న వ్యక్తులను ఎంపిక చేయాలని కోరారు,ఆయా నియోజకవర్గాలలో తాగునీటి సమస్య నివారణకు,కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని,జిల్లా కార్యాలయం, ఆర్డీవో కార్యాలయాలు,తహశీల్దార్ కార్యాలయాలు మరియు అన్ని సచివాలయాలలో వాట్సాప్ పాలన పోస్టర్లు మరియు ఫ్లెక్సులు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు.నీటి నాణ్యత తనిఖీని నిరంతరం పర్యవేక్షించాలని డీఎంహెచ్వో %ఓ% ఆర్డిఓ లను ఆదేశించారు,తాగునీటి పైపులైన్లు ఎక్కడ లీకేజీ కాకుండా ముందస్తుగా మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.పారిశుధ్యం,నీటి కాలుష్యం మరియు పైపు లైన్లను తనిఖీ చేయాలని డీపీవో ను ఆదేశించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంఅమలులో మినీగోకులంలో,ఫారంపాండ్స్,పశువులకు నీటి తొట్టెల నిర్మాణం పనులు చేపట్టాలి రోడ్డు కనెక్టివిటీ ఉండే ప్రాంతాలను గుర్తించి పనులు మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పుట్టపర్తి సువర్ణ, ధర్మవరం మహేష్,పెనుగొండ ఆనంద్, కదిరి శర్మ, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి,డిపిఓ సమత, డి ఎం హెచ్ ఓ ఫిర్జ్ బేగం,డి ఎమ్ ఏ పిడి విజయేంద్ర ప్రసాద్,డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, ఎస్పీడీసీఎల్ ఎస్సీ ఈ సురేంద్రనాథ్,సిపిఓ విజయ్ కుమార్,నెడ్ కాప్ అధికారి, పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా

**-పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి.**

**-మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి.**

**-ప్రమాద బీమా,ఉద్యోగ భద్రత కల్పించాలి.**

**-అర్హత కలిగిన కార్మికులను పర్మినెంట్ చేయాలి**

**-ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి :-నూనె వెంకటేశ్వర్లు**




జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 04: డిండి :-తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలని నూనె వెంకటేశ్వర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు.పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసి,కనీస వేతనం ఇవ్వాలని,గ్రీన్ చానల్ ద్వారా నేరుగా బ్యాంక్ అకౌంట్లోనే కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే జమ చేయాలని కోరారు.మండలంలోని గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు 3 నెలల నుండి 10నెలల వరకు పెండింగ్లో ఉన్నాయని,నెలల తరబడి జీతాలు రాక కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు.గ్రామపంచాయతీ కార్యదర్శులు, అధికారులు, కార్మికులపై కక్షసాధింపులు మానుకోవాలని,నేరుగా బ్యాంకు ఖాతాలో వాళ్ల జీతాలు ప్రతినెల జమ చేయాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి,ఉద్యోగ భద్రత కల్పించాలని పీఫ్,ఈఎస్ఐ ప్రమాద బీమా అమలు చేయాలని,అర్హత కలిగిన కార్మికులను పర్మినెంట్ చేసి వారి సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన మెమోరండంను ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బుషిపాక లింగమయ్య,గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు, రామవత్ జవహర్ లాల్,లాలాను తోపాటు దావీదు,బుచ్చయ్య,లక్ష్మయ్య పర్వతాలు, లింగమ్మ, శాంతినాయక్,అంజయ్య,వెంకటయ్య,పరమేష్,భారతి, సుజాత, వాల్య, వెంకటమ్మ, సుక్య,అంజయ్య,బిక్షమయ్య, తదిరులు పాల్గొన్నారు.

# ఆ స్కూల్లో విలేకరులకు నో ఎంట్రీ ఎందుకు ?

**సాగర్ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో చోటు చేసుకున్న వైనం**

**ప్రెస్ మీట్ కు వెళ్లిన విలేకరులకు అనుమతులు ఇవ్వని ప్రిన్సిపల్ మేరీ మంజుల**

**విలేకరులను లోపలికి రానివ్వద్దంటూ సెక్యూరిటీ గార్డ్స్ కు హుకుం జారీ**

**అనుమతులు ఇవ్వకపోవడం వెనుక దాగి ఉన్న రహస్యం ఏమిటి ?**




జన సముద్రం న్యూస్ మాచర్ల, ఏప్రిల్ 4. మాచర్ల మండలం విజయపురిసౌత్ బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలకు ప్రెస్ మీట్ కోసం వెళ్లిన విలేకరులకు సదరు ప్రిన్సిపల్ మేరీ మంజుల నో ఎంట్రీ అంటూ హుకుం జారీ చేసిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. అసలు విషయంలోకి వెళ్తే స్థానిక పాఠశాలను పల్నాడు జిల్లా స్కూల్ ఎడ్యుకేషన్ నోడల్ ఆఫీసర్ ఎం.గీతా, జీసీడీఓ రేవతి సందర్శించారు.ఈ నేపథ్యంలో సదరు పాత్రికేయులు సందర్శనకు గల వివరణ తెలుసుకునేందుకు పాఠశాలకు వెళ్లారు.ఈ క్రమంలో గేటు వద్ద ఉన్న సెక్యూరిటీ గార్డ్స్ ను ప్రెస్ మీట్ కొరకు విలేకరులు వచ్చారని ప్రిన్సిపల్ కు తెలియజేయాలని కోరారు. సెక్యూరిటీ గార్డ్స్ ఈ విషయాన్ని ప్రిన్సిపల్ కు తెలుపగా విలేకరులను లోపలికి రానివద్దంటూ వారిని గేటు బయటే ఉంచాలంటూ ప్రిన్సిపల్ ఆదేశాలు జారీ చేసినట్లు వారు తెలిపారు. పాఠశాలకు ప్రెస్ మీట్ కొరకు వెళ్లిన విలేకరులను ప్రిన్సిపల్ లోపలికి అనుమతించకపోవడం పై సర్వత్రా పలు అనుమానాలు నెలకొన్నాయి. ఇటీవల ప్రిన్సిపల్ మేరీ మంజుల పై పీఎంశ్రీ నిధులు దుర్వినియోగంపై పలు పత్రికల్లో కథనాలు వచ్చిన విషయం విధితమే. ఇప్పుడు పాఠశాలలోకి విలేకరులకు నో ఎంట్రీ అంటూ హుకుం జారీ చేయడంపై పలు సందేహాలకు తెరలేచింది. గతంలో పాఠశాలలో విధులు నిర్వహించిన ఆయా ప్రిన్సిపల్స్, విలేకరులకు ఎంతో గౌరవం, మర్యాదలు ఇచ్చేవారు. కానీ ప్రస్తుత ప్రిన్సిపల్ మేరీ మంజుల విలేకరులకు నో ఎంట్రీ అంటూ హుకుం జారీ చేయడంపై స్థానికంగా పలు ప్రకంపనలు వెల్లువెత్తుతున్నాయి.తక్షణమే సంబంధిత ఉన్నతాధికారులు స్థానిక పాఠశాలను సందర్శించి ప్రిన్సిపల్ హుకుం వెనక ఉన్న రహస్యాన్ని చేదించాలని పలువురు కోరుతున్నారు.



## సన్నబియ్యం పంపిణీ చేసిన బద్దెల శ్రీనివాస్,జరుపుల లక్ష్మి

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 04: డిండి :-

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సన్న బియ్యం కార్యక్రమాన్ని దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా డిండి మండల పరిధిలోని గోనబోయినపల్లి,దేవత్ పల్లి తండా రేషన్ షాప్ లో లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్పుల లక్ష్మి- తిరుపతి శుక్రవారం లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సన్నబియ్యం పథకం పేదలకు వరం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో రాష్ట్రంలో పేద ప్రజలకు సన్న బియ్యం పథకం అమలు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డీలర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు చిడుతల రామాయణంకథ ఆట ప్రారంభం

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 04 : డిండి :- నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని దర్గా బజార్లో నేటి నుండి అనగా శని,ఆది,సోమ మూడు రోజులపాటు చిరుతల రామాయణం కథ ఆటను వేస్తున్నట్లు, గ్రామానికి చెందిన నిర్వాహకులు ఆమనగంటి కృష్ణ తెలిపారు.కావున ఈ కార్యక్రమానికి గ్రామ,పరిసర గ్రామ ప్రజలు,వీక్షకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కృష్ణ కోరారు.

## చిగురుమామిడి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సందబోయిన శ్రీనివాస్.

**ఎస్సై బండి రాజేష్ వీఆర్ బదిలీ..**




చిగురుమామిడి: జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 4:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ఎస్సైగా సందబోయిన శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.చిగురుమామిడిలో ఎస్సైగా పనిచేసిన బండి రాజేష్ కరీంనగర్ వీఆర్ కు బదిలీ అయ్యారు. సంవత్సరన్నర కాలంపాటు చిగురు మామిడి మండలంలో విధులు నిర్వర్తించిన ఎస్సై రాజేష్ బదిలీ అయ్యారు. కరీంనగర్ క్రైమ్ స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహించిన శ్రీనివాస్ చిగురు మామిడి ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు.శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా నిరంతరం పనిచేసిన ఎస్సై రాజేష్ బదిలీ కావటం బాధాకరమన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై శ్రీనివాస్ కు మండల ప్రజలు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్సై కోరారు.



## రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి చింతలపూడి నియోజకవర్గానికి వచ్చినటువంటి పార్టీ సభ్యత్వ

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్4

బూత్ ఇంచార్జ్ లకు, మండల గ్రామ పార్టీ ఇంచార్జ్ లకు ఈ సభ్యత్వ కార్డులు శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ చేతుల మీదుగా అందించారు, ఈ కార్డు లను ప్రతీ గ్రామంలో సభ్యత్వం తీసుకున్న ప్రతీ సభ్యునికి కార్డు చేరే లాగా క్యాడర్ చొరవ చూపించాలని గౌరవ శాసన సభ్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ ముత్తారెడ్డి మరియు పట్టణ, మండల, గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులను చేర్పించండి

**ప్రత్యేక డ్రైవ్ లో విద్యాశాఖ బృందం**

ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 04ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండల లో మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ 1 జి చక్రధర్ రాజు మరియు ఎంఈఓ 2 జె రెడ్డయ్య ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను చేర్పించుట కొరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు ఉన్నాయని వాటిని వినియోగించుకుని, విద్యార్థులు చక్కని విద్యాబుద్ధులు నేర్చుకుంటారని తల్లిదండ్రులతో స్వయముగా ప్రతి ఇల్లు తిరిగి ప్రేరణ కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి సుబ్రహ్మణ్యంమరియు డి విజయబాబు, శశిధర్ రెడ్డి, భాస్కర్ మరియు సి ఆర్ పి ఎం .హరిప్రసాద్ ఎం ఐ ఎస్ ఏ శంకరయ్య పాల్గొన్నారు.



## మాజీ గ్రంథాలయ చైర్మన్ అమరేందర్ గౌడ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల

మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్ 75 వ జన్మదిన వేడుక బిఆర్ఎస్ పార్టీ కుటుంబసభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొని మాజీ గ్రంథాలయ చైర్మన్ అమరేందర్ గౌడ్ తో కేక్ కట్ చేయించి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కొలుపుల కమలాకర్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య,మాజీ ఎంపీపీలు కేశవపట్నం రమేష్,అతికం లక్ష్మీనారాయణ,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,జిల్లా టిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్,వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



## గుండ్లపాడు లో నాటు సారాయి సీజ్ చేసిన ఎక్సైంజ్ అధికారులు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 4, వెల్దుర్తి మండలం.

ది 04.04.2025 తేదీన మాచర్ల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మాచర్ల ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మరియు గుంటూరు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బందితో కలిసి వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామములో రాబడిన సమాచారం మేరకు జరిపిన ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ దాడులలో భాగంగా 2.25 లీటర్ల పరిమాణం కలిగిన 27 ప్లాస్టిక్ బాటిల్స్ (60.875 లీటర్ల) నాటు సారాయిని సీజ్ చేయటం జరిగినది, మరియు ఒక్క ముద్దయిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని మాచర్ల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలియ చేయటం జరిగినది. ఆదేవిదంగా మాచర్ల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిది లో నాటు సారాయి, ఇతర రాష్ట్ర లకు సంభందించిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ అమ్ముచున్న వారిపై దాడులు నిర్వహించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియ జేసినారు మరియు మీకు ఏమయినా నాటు సారాయి మరియు నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ కు సంభందించిన సమాచారం ఉంటే మాకు చేయగలరని మరియు ప్రజలు నుండి ఎవరైనా మాకు సహకరిచి సమాచారం తెలియపరిచిన యెడల వారి పేర్లు వివరాలను గోప్యంగా ఉంచుతామని మాచర్ల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

## మానవత్వంతో వృత్తిని గౌరవించి ప్రాణం కాపాడిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

జనసముద్రం న్యూస్ఏప్రియల్ 4 బ్యూరో చీప్ టెంపుల్ టౌన్ భద్రాచలం.



ఈరోజు గౌరవ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీతుమ్మల నాగేశ్వరావు శ్రీరామ నవమి ఏర్పాట్లను సమీక్షించు నిమిత్తం భద్రాచలం వచ్చిన మంత్రి తుమ్మల సబ్ కలెక్టర్ ఆఫీసులో జరిగిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం భద్రాచలం సీనియర్లీడర్ ఇంటి వద్ద పార్టీ నాయకులతో మాట్లాడారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుమ్మగూడెం మండల నాయకుడు తోటమళ్ళ సుధాకర్. గుండె పోటు కు గురై తీవ్రంగా ఇబ్బంది పడటం జరిగింది. ఆ సమయంలోఅక్కడే వున్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు మానవత్వంతో స్పందించి సుధాకర్ పాలిట దేవుడు లా తక్షణం CPR చేసి రక్షించారు. ఇందుకు అక్కడున్న వారందరూ ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావును అభినందించి ధన్యవాదాలు తెలియజేశారు.



## రాజీవ్ యువ వికాసంపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.04)

జనసముద్రం న్యూస్ భువనగిరి ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం రోజున తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం గడువు తేదీ 5వ తారీఖు నుంచి 14 వరకు పెంచామని తెలిపారు.రాజీవ్ వికాసంపై అవగాహనకై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు.రాజీవ్ యువ వికాసంకై దరఖాస్తు చేసుకునే వారికి 2024 క్యాస్ట్ సర్టిఫికెట్,రేషన్ కార్డు ఉంటే చాలు అని అన్నారు.

### అంగరంగ వైభవంగా

## 34వ వార్షికోత్సవంలో పాల్గొన్న వద్దేపల్లి రాజేశ్వరరావు దంపతులు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 5



కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఈనెల 2'వ తేదీ నుంచి 34'వ వార్షిక బ్రహ్మోత్సవములు అంగరంగా వైభవంగా నిర్వహిస్తున్న సందర్భంగా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు సతీసమేతంగా, శుక్రవారం రోజున శ్రీవర్ల శాంతి కళ్యాణ మహోత్సవములో పాల్గొని శ్రీమన్నారాయణ కృపాకటాక్షాలకు పాత్రులైనారు, తదనంతరం ఆలయ ప్రాంగణం నందు నిర్వహించిన అన్న సమారాధన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. లోకకళ్యాణార్థం నిర్వహించే శ్రీవారి కల్యాణంలో పాల్గొన భక్తజనులు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, 6'వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించే శ్రీరామనవమి వేడుకల్లో ఎక్కడికక్కడ ప్రతి ఒక్క హిందువు తప్పనిసరిగా పాల్గొనవలసిందిగా వద్దేపల్లి రాజేశ్వరరావు కోరారు.




## మీకోసం కార్యక్రమం నిర్వహించిన ఉట్నూర్ పోలీసులు

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 4 ఉట్నూర్ మండలంలోని బాబా పూర్ గ్రామంలో జిల్లా ఎస్ పి అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉట్నూర్ పోలీసుల ఆధ్వర్యంలో పోలుసులు మీకోసం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సి ఐ మొగిలి మాట్లాడుతూ సైబర్ మోసాలు, డ్రగ్స్ వల్ల ప్రజలు చాలా నష్ట పోతున్నారని ఎలాంటి అపోహలను నమ్ముకొవాదన్నారు. పోలీసులు ఎప్పుడు మీకోసం ఉంటారని అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా పోలీసు స్టేషన్ కి వచ్చి దరఖాస్తు లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం ఎస్ ఐ మనోహర్, పోలీసు సిబ్బంది లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో ఎయిర్ పోర్టుకు అనుమతి రావటం శుభ పరిణామం

### ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఇంచార్జి ఆత్రం సుగుణక్క





ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 4ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు కు భారత వాయు సేన అనుమతి ఇవ్వటం ఆదిలాబాద్ ప్రజలతోపాటు తెలంగాణ ప్రజలకు శుభపరిణామం అని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు.శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సుగుణక్క మాట్లాడారు.2009 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కేంద్ర మంత్రి జైరాంరమేష్ చొరవతో ఇక్కడ ఎయిర్ పోర్ట్ ఆశలు చిగురించాయని,ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు ముందడుగు పడిందని తెలిపారు.గత కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో దీనికి ఒక్కడుగు కూడా ముందుకు పడలేదు.ఎయిర్ పోర్ట్ విషయంలో అప్పటి సీఎం కేసీఆర్,స్థానిక బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు పట్టించుకోక పోవటంతోనే ఆదిలాబాద్ కు తీవ్ర అన్యాయం జరిగిందని,జిల్లాను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారని ఆరోపించారు.తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు.ఆదిలాబాద్ కు ఎయిర్ పోర్ట్ తెస్తానని ఇటీవల అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర విమాన యాన శాఖతో సంప్రదింపులు జరిపి అనుమతులు తీసుకురావడం సంతోషంగా వుందని,మాట ఇచ్చిన ఆరు నెలల్లోనే రాష్ట్రానికి రెండు ఎయిర్ పోర్టులను తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. కానీ ఇక్కడి బిజెపి నాయకులు మేమే తెచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారు. ఎయిర్ పోర్టుకు అనుమతులు మీరే తీసుకు వస్తే.. ఆదిలాబాద్ లోని సిసిఐ ని కూడా తెరిపించే బాధ్యత తీసుకోండి. సీసీఐ ని తెరిపిస్తే బిజెపి నాయకులు అందరికీ పాలాభిషేకం చేస్తాం.. అని అన్నారు.ఇక్కడ ఎయిర్ పోర్ట్ నిర్మాణం జరిగితే అడవుల జిల్లా,వెనుక బడిన జిల్లాగా పేరున్న ఆదిలాబాద్ ప్రగతి రూపు రేఖలే మారుతాయి. స్థానికంగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పడి ఆర్థిక పురోగతి సాధించి,అన్నిరంగాలలో ఆదిలాబాద్ అభివృద్ధి చెందే అవకాశం వుందని అన్నారు.ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆదిలాబాద్ జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ ప్రజపాలనలో రాష్ట్రంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సునీల్ జాదవ్, సోమరి నాగోరావు,విశాల్, గోవింద్, గోపీనాథ్, సంతోష్, అభిషేక్, వీర్షావ్, రాజవ్వ, సుమిత్ర, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే పైళ్లకి ఆహ్వానం

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.04) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్,పంజాల సతీష్ గౌడ్,యాకరి రమేష్,జంగా సతీష్,టంగుటూరి గణేష్,పొన్న పాండు,పర్వతం నరసింహ,మెరుగు విజయ పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మార్చి 4 మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట మండలం జంగరాయి గ్రామానికి చెందిన చిన్నంగల భారతమ్మ రెండు రోజుల క్రితం చనిపోయింది విషయం తెలుసుకున్న జిల్లా బీఆర్ఎస్ నాయకులు కంట తిరుపతి రెడ్డి బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రవీందర్ రెడ్డి బాగా రెడ్డి భూపాల్ రెడ్డి బందెల సుధాకర్ గడ్డం సురేష్ పాల్గొన్నారు



## బబ్బుగూడ నాళాను పరిశీలించి, ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించిన మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్

దినసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 5 కూకట్ పల్లి పరిధిలో కురిసిన అకాల వర్షం వల్ల బబ్బుగూడ నాళా నిండి ఇళ్ళలోకి నీరు వచ్చే ప్రమాదం పొంచి ఉందని స్థానికులు మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆయన ఆ ప్రాంతంలో పర్యటించి నాళా ప్రవాహాన్ని పరిశీలించారు.నాళాలో చెత్తా చెదారం పేరుకుపోయి ప్రవాహానికి అడ్డు తగులుతుందని గమనించి ఫోన్ ద్వారా అధికారులను సంప్రదించి సమస్యను వివరించారు.నాళాలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడానికి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు,లేని పక్షంలో నాళా నిండి ప్రక్కనే ఉన్న ఇళ్లలోకి నీరు చేరుతుందని వివరించారు.దానికి సానుకూలంగా స్పందించిన అధికారులు వెంటనే సమస్య రాకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తిరుపతి, కాలనీల అధ్యక్షులు బోడ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మాజీద్, వెంకటేష్, హరిబాబు, రాజ్ కుమార్, సుందర్, మణి రాజ్ గౌడ్,ఆజామ్, నాయుడు తదితరులు పాల్గొన్నారు



## ఆల్విన్ కాలనీ ఫేస్ 1 లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 5124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1 లో డ్రైనేజ్ మరియు రోడ్లకు సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ ఆల్విన్ కాలనీ ఫేస్ 1 లో ఎ.ఇ శ్రావణి, వాటర్ వర్క్స్ మేనేజర్ ఝాన్సీ మరియు కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో కొంతమేర డ్రైనేజీ లైన్ మరియు సీసీ రోడ్ల పనులు పూర్తిచేయవలసి ఉంది కాబట్టి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో పనులు పూర్తిచేస్తామని కాలనీ వారికి హామీ ఇచ్చారు. అలాగే వీధి దీపాలు వెలగక రాత్రి సమయంలో సమస్యగా ఉందని కాలనీ వాసులు తెలియచేయడంతో కార్పొరేటర్ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో బి.వెంకటేష్ గౌడ్, కుమారచారి, రఘు, లక్ష్మీ, హేమలత, పోశెట్టిగౌడ్, శంకర్, జైహింద్ రెడ్డి, ఐజాక్, రాములు, సునీల్ గౌడ్, ఖదీర్, కృష్ణయ్య, నాగేశ్వరరావు, శాస్త్రి, లలన్ పాల్గొన్నారు.



## నాగార్జున కాలనీలో అధికారులతో కలిసి కార్పొరేటర్ పాదయాత్ర

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 5

కూకట్పల్లి నియోజకవర్గ%శీ%లో ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున కాలనీలో శుక్రవారం నాడు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ జలమండలి మేనేజర్ అనిల్ గౌడ్ తో జిహెచ్ఎంసి ఏఈ రాధాకృష్ణతో కలిసి సమస్యలపై పాదయాత్ర నిర్వహించడం జరిగింది పాదయాత్రలో భాగం గా నాగార్జున కాలనీ లో మంచినీరూ లో ప్రెషర్ మరియు కొన్ని ఇళ్లలో మురికి నీరు వస్తుందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది వారంరోజుల్లో సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది కాలనీ లో ఒకరోడు వేయాల్సినది ఉండగా ఆది కూడా తొందరలో వేయిస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నసీర్,సలాఉద్దీన్ బషర్,



## ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ ఓ సి ద్వారా అందజేత

జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 5కూకట్పల్లి నియోజక వర్గం ఫతేనగర్ నగర్ డివిజన్ లో నివాసం ఉంటున్న జి.అరుణ వయస్సు 42 సంవత్సరాలు, చేతి గాయం అవడం వలన నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ హాస్పిటల్ లో చేరడం జరిగింది. వైద్యులు చేతికి బైపాస్ సర్జరీ చేయవలసిందిగా సూచించారు.వారి తనయుడు అయినటువంటి మౌనేందర్ గౌడ్ కూకట్పల్లి లోని కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిది కి అప్లై చేయించగా.. వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ ఓ సి ద్వారా రూ .1,00,000/ (లక్ష రూపాయలు) మంజూరు అయినవి.ఆ ఎల్ ఓ సి లెటర్ ను కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదగా జి అరుణ తనయుడికి శుక్రవారం రోజున బాలనగర్ పార్టీ కార్యాలయంలో అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, తూము వేణు, పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, దండగుల యాదగిరి, రాఘవేందర్, కుక్కల రమేష్, యుగేందర్ , మధు గౌడ్, మేకల రమేష్, మల్లికార్జున్ యాదవ్, మస్తాన్ రెడ్డి, అయాజ్ , ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మౌనేందర్ గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైత్ టర్బో ప్రైవేట్ లిమిటెడ్ సౌజన్యంతో పాఠశాలలో మౌలిక వసతులు ప్రారంభం

యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్ (ఏప్రిల్.04)
బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామం ఉన్నత పాఠశాలలో వైత్ టర్బో ప్రైవేట్ లిమిటెడ్ నాచారం వారి సౌజన్యంతో ఐదు లక్షల రూపాయలతో హైస్కూల్లో వంట షెడ్డు,ఆర్వో వాటర్ ప్లాంట్,ప్రహరీ గోడ సైన్సు ల్యాబ్ ఎక్విప్మెంట్ ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండలఎంఈఓ సురేష్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి ఉమాదేవి, ఏఏపిసి చైర్మన్ ఎరుకల నవ్య,కంపెనీ హెచ్ఆర్ అల్లాదుర్గం మహేష్,మనోహర్,ఇంద్రజ,నగేష్,గ్రామ ఈవో అలివేలు,గ్రామ తాజా మాజీ సర్పంచ్ లతా రాజేష్ బాబు,సుర్వి వేణు గౌడ్,శివగల్లా ఇస్తారీ,మాజీ జెడ్పిటిసి పెంటయ్య,వాకిటి సంజీవరెడ్డి,దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్లబాలరాజ్,కడెంసాయిలు,శివరాంరెడ్డి,రాజమల్లేష్, కడెంపాండురంగం,దేశంశ్రీకాంత్,భానుచందర్,శ్రీనాథ్,




దొడ్డిజంగయ్య,బాలరాజ్,శివలక్ష్మి,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక కలుప వ్యాపారం కొనసాగిస్తున్న బడా వ్యాపారులు

### బయ్యారం మండలంలోని పలు గ్రామాలలో అధికారుల కనుసందనలో కలుప ఇసుక దొంగ వ్యాపారం.





జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 4 మహబూబాబాద్ జిల్లా
బయ్యారం మండల కేంద్రంలోని బడా ఇసుక వ్యాపారుల దందా హద్దులు మీరు పోతున్నాయి పట్టీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు సీసీ రోడ్ల నేపంతో దొంగ వ్యాపారం కొనసాగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. సంబంధిత అధికారులకు వివరణ కోరగా అలాంటి ది ఏమి జరగట్లేదని డొల్ల మాటలు పలుకుతున్నారు. బయ్యారం ఫారెస్ట్ పరిధిలోని బీట్ ఆఫీసర్లు అక్రమంగా కలప రవాణా చేసే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల అక్రమ దందా వ్యాపారం పేట్రిల్లుతుంది తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా ఇసుక కలుప రవాణా చేసే బడా వ్యాపారులపై కఠిన చర్యలు చేపట్టాలని లేనియెడల సంబంధిత పై అధికారులకు విషయాన్ని తెలియజేయడం జరుగుతుందని బయ్యారం మండలంలోని ప్రజలు వాపోతున్నారు.

## సీతాఫల్ మండి లో ఈ నెల 21న జరిగే ప్లీనరీ సమావేశంలో మంథని తెలంగాణ ఉద్యమకారులందరు పాల్గొనాలి...:ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య

జనసముద్రం న్యూస్ : ఏప్రిల్ 4 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)
పెద్దపల్లి జిల్లాలోని మండలం మంథని లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఆనంతరం సాంబయ్య మాట్లాడుతూ సికింద్రాబాద్ సీతాఫల్ మండి లో ఈ నెల 21న జరిగే ప్లీనరీ సమావేశానికి రాష్ట్ర కమిటి పిలుపు నివ్వడం జరిగిందని, అందుకని మంథని మండల ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని అలాగే సహాయ సహకారాలు అందించగలరని మండల కమిటి నిర్ణయించడం జరిగింది. సమావేశానికి హాజరై తమ యొక్క పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయకుమార్, డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు కండల సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, మంథని మండల మహిళ



అధ్యక్షురాలు మబ్బు ఓదమ్మ, రాష్ట్ర మహిళా కార్యదర్శిలు ముస్కె ఈశ్వరమ్మ, అక్కపాక లక్ష్మి, తెలంగాణ ఉద్యమకారులు మంథని సంపత్, పల్లె రాజయ్య, తాటి బుచ్చయ్య గౌడ్, ముసుకుల ప్రభాకర్ రెడ్డి, మిర్యాల రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ -ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్ (ఏప్రిల్.04)
బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామంలోని రేషన్ షాపులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి,లబ్దిదారులకు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంకూరి కృష్ణ,కొరిమిల్ల కృష్ణ రెడ్డి,గ్రామ పెద్దలు సంకూరి బాలయ్య,మెట్టు అంజిరెడ్డి,కొరిమిల్ల చిన్న గోపాల్ రెడ్డి,కొరిమిల్ల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రామ నవమి ఉత్సవాలు ప్రారంభం -పసుపు కొట్టిన మహిళలు

తొర్రూర్ డివిజన్ జనసముద్రం న్యూస్ ఏప్రిల్ - 4
తొర్రూర్ డివిజన్ కేంద్రం లో ఓంకార నిలయ ప్రాంగణంలో ఉన్న సీతా రామ మందిరం వద్ద ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఘనంగా ప్రారంభం అయ్యాయి. పురోహితులు కే రమేష్ శర్మ, ఆర్. శివ లు విశ్వక్సెన పూజ, కళష స్థాపన చేయగ, మహిళలు పసుపు కొట్టె కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం అధ్యక్షులు సురేష్ మాట్లాడుతు గత ఎన్నో ఏళ్లుగా పట్టణం లోని వ్యాపార వాణిజ్య సంస్థ ఆధ్వర్యంలో శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవ వేడుకలు ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నామని, తాము భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వివిధ వ్యాపార వర్గాల వారి సహకారం తో ఈ వేడుకలు చేపడుతున్నామని చెప్పారు. శుక్రవారం సాయంత్రం పూజ,తో పాటుసౌందర్య లహరి మహిళా భక్త బృందం చే విష్ణు సహస్ర నామ, సౌందర్య లహరి పారాయణం చేసారు. నేడు ఉదయం కల్యాణ తలంబ్రాలు కలుపుట, సాయంత్రం వికాస తరంగిణి వారిచే విష్ణు సహస్ర నామ పారాయణ సుందర సత్సంగం వారిచే



భజన జరుగుతుందని చెప్పారు. ఆదివారం ఉదయం 9 గం లకు శివాలయం వద్ద ఎదుర్కోలు, 11 గం లకు పాటిమీద సీతారామ కల్యాణం, ప్రసాద వితరణ

## ఘనంగా మాజీ గ్రంథాలయ చైర్మన్ డా.జడల అమరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.04) జనసముద్రం న్యూస్
భువనగిరి పట్టణ కేంద్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్ జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెవైజి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ మరియు టేకులసోమారం గ్రామంలో గల ఓల్డ్ ఏజ్ హెూమ్ అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో చలివేంద్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా యశిల్ గౌడ్ మాట్లాడుతూ నిండు



నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలనికోరుకున్నారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాసాల లింగ స్వామి,షేక్



సయ్యద్,ఎర్రసానిసాయి,శ్రీరాంశరత్,వనగంటివెంకటేష్,అభి,భాను,కార్యకర్తలు,అభిమానులు,శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్ డ్రైవింగ్ పై సబ్ డివిజన్లో స్పెషల్ డ్రైవ్

**- వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు...**
**- వాహనదారులకు అన్ని పత్రాలు తప్పనిసరి...**
**- హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ ...**

జనసముద్రం న్యూస్:(ఏప్రిల్ 04)హుజురాబాద్.
వాహనాలు నడిపే వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జి హెచ్చరించారు.శుక్రవారం కరీంనగర్ సిపి గౌస్ ఆలం ఆదేశాల మేరకు సబ్ డివిజన్లో నెంబర్ ప్లేట్ లేని వాహనాలు,మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. హుజురాబాద్ సబ్ డివిజన్ లోని పలు ప్రాంతాలలో జరిపిన వాహన తనిఖీల్లో 16 మైనర్ డ్రైవింగ్ తో పాటు నెంబర్ ప్లేట్ లేని సుమారు 67 వాహనాలను వరకు సీజ్ చేశారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా వారి వెంట వాహనానికి



సంబంధించిన అన్ని పత్రాలు ఉండాలని అన్నారు. వాహనానికి నెంబర్ ప్లేట్ సరిగా లేకున్నా నెంబర్ ప్లేట్ల పై పిచ్చి రాతలు రాసిన వాహనాన్ని సీజ్ చేస్తామని అన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నెంబర్ ప్లేట్ ఉండాలని అన్నారు.
డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ విధిగా ధరించాలని సూచించారు.హెల్మెట్ ధరించడం వలన ఎన్నో ప్రమాదాల భారి నుంచి కాపాడుకోవచ్చు అని అన్నారు.అలాగే మైనర్లకు డ్రైవింగ్ ఇస్తే వాహన



యజమాని పై సెక్షన్ 181,199(A)కేసు నమోదు చేయడంతో పాటు వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కేసులు నమోదు చేయడంతో పాటు లైసెన్స్ కూడా రద్దు చేయడం జరుగుతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్, రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట టౌన్ సిఐ వరగంటి రవి,ఎస్సైల తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ విద్యుత్ వినియోగరులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాలి:ఇంచార్జీ డైరెక్టర్ మధుసూదన్...


జనసముద్రం న్యూస్:
(ఏప్రిల్ 04)హుజురాబాద్ టౌన్.
హుజురాబాద్ పట్టణ విద్యుత్ వినియోగరులకు మరింత మెరుగైన,నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించబడుతుందని ఇంచార్జీ డైరెక్టర్ మధుసూదన్ పేర్కొన్నారు.
నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ హుజురాబాద్ టౌన్ లో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా నిర్మించబడిన నూతన సబ్ స్టేషన్( కళాశాల గ్రౌండ్ )గురువారం సాంకేతికంగా ఛార్జ్ చేయబడింది.ఈ సబ్ స్టేషన్ (కళాశాల గ్రౌండ్ ) ను ఇంచార్జీ డైరెక్టర్(ఆపరేషన్స్)టి.మధుసూదన్ ప్రారంభించారు. కరీంనగర్ సూపరిండెంట్ ఇంజనీర్ రమేష్ బాబు అధ్యక్షన ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా




ఇంచార్జీ డైరెక్టర్ (ఆపరేషన్స్) టి.మధుసూదన్ మాట్లాడుతూ ఈ సబ్‌స్టేషన్ ప్రారంభం ద్వారా హుజురాబాద్ పట్టణ విద్యుత్ వినియోగరులకు మరింత మెరుగైన,నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిచగలుతుతామని అన్నారు. ఓల్టేజ్ సమస్యలు ఇక ఉండవని, విద్యుత్ అంతరాయాలు కనిష్ట స్థాయికి వస్తాయని తెలిపారు.ఈ కొత్త సబ్‌స్టేషన్ ప్రారంభంతో హుజురాబాద్ పట్టణ అభివృద్ధికి ఎంతగానో దోహద పడుతుందని, పరిశ్రమలు,విద్యా సంస్థలు, వ్యాపార వృద్ధికి ఊతమిస్తుంది అని తెలిపారు.ఈ సబ్ స్టేషన్ ద్వారా హుజురాబాద్ పట్టణంకు మేలు జరుగుతుందని,ఓవర్ లోడ్ సమస్యలుఉండవని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో లక్ష్మా రెడ్డి డిఈ హుజురాబాద్, చంద్రమౌళి డిఈ కన్స్ట్రక్షన్,కాళిదాస్ డిఈఎంఆర్టి, శ్రీనివాస్ఏడిఈహుజురాబాద్,అంజయ్యఏడిఈకన్స్ట్రక్షన్,శ్రీనివాస్ఏఈహుజురాబాద్,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం సత్వరం చూపకుంటే కార్పొరేషన్ ను ముట్టడిస్తాం -బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఏప్రిల్.04)జనసముద్రం న్యూస్
ఫీర్జాదిగూడ కార్పొరేషన్ లో గురువారం రోజున పర్యటించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి,సమస్యల పరిష్కారం కొరకు మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,జిల్లా యువ మోర్చ అధ్యక్షుడు పవన్ రెడ్డి,శడకొండకరుణాకర్‌రెడ్డి,స్వరూప్‌చంద్ర,సుధాకర్ చారి మరియు బిజెపి నాయకులు కాలనీ వాసులతో శుక్రవారం రోజున కమిషనర్ ను కలిసి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫిర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని అయోధ్య నగర్,సుమా రెసిడెన్సీ కాలనీలలోని మురుగునీరు త్రాగునీటితో కలసిపోయి ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నా కమిషనర్ మరియు అధికారులు కుంటి సాకులు చెప్పడం పరిపాటిగా మారింది.అధికారులుతక్షణమేపనులుమొదలుపెట్టక పోతే,కార్యాలయం ముట్టడితో పాటు సిబ్బందిని నిర్బంధించే పరిస్థితిని తెచ్చుకోవద్దు.డబ్బు బలంతో అక్కడ ఉన్న కంపెనీలు కాలుష్య వ్యర్థాలు మురుగు నీటి కాలువల్లో వదలడం వల్ల ఆ నీరు త్రాగునీటితో



కలసి ప్రజల ఆరోగ్యం ఆఖరికి కిడ్నీ సంబంధిత వ్యాధులకు ప్రభావితం అవుతున్నారు.ఎస్ఎన్డిపి పనులు నత్తితో పోటీ పడుతున్నాయి.ఆ పనుల జాప్యం పక్కన బెట్టి కార్పోరేషన్ సొంత నిధులతో వేరుగా నీటి పైప్ లైన్ ను వేయొచ్చు.ఇక్కడి ప్రజలు కడుతున్న పన్నులతో జీత భత్యాలు తీసుకుంటూ వారి సమస్యలు పరిష్కారం చేయకుండా ఉండడం



వల్ల వారి ఉసురు తగులుతుంది.ఒక ప్రణాళిక లేకుండా కమీషన్ల కొరకు చేపట్టిన పనులు పూర్తిగా నిరుపయోగంగా మారే ప్రమాదం ఉంది.రోడ్ల పైకి మురుగు నీరు చేరడం వల్ల ప్రజలు ప్రయాణాలు సాగించలేని దుర్భర పరిస్థితుల్లో బతుకిడుస్తున్నారని అన్నారు.

## ఉచిత సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతక్కి మసూదన్ రావు

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల
ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 4
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోట గడ్డ గ్రామంలో ఇల్లందునియోజకవర్గం ఎమ్మెల్యే కోరం కనకయ్య పిఏసిఎస్ అధ్యక్షుడు మూల మధుకర్ రెడ్డి.ఆదేశాల మేరకు కోటగడ్డ గ్రామంలో ఉచిత సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్నిమంగళవారంరాష్ట్రవ్యాప్తంగాప్రారంభించిన నేపథ్యంలో జిల్లాలో బయ్యారంమండలం కోట గడ్డ గ్రామము లో పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి కాంగ్రెస్ పార్టీ నాయకుడు నూతనకి మసూదన్ రావు , నల్లబెల్లి శీను నూతన్కి భూషణ్ రావు తెల్లం సీతారాములు పరిష్క వెంకన్న పూనం రమేష్ దొంతు నరసయ్య నారగాని యాకయ్య ఆయన వెంట స్థానిక గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు సానుభూతిపరులు మొదలగువారు ఉన్నారు.



# అల్లం భద్రమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి 25 కేజీ ల రైస్ బ్యాగ్ అందజేత మరియు ఆటో యూనియన్ 50 కేజీల రైస్ బ్యాగ్ అందజేత

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 4

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాచినపల్లి గ్రామపంచాయతీ మద్య గుంపు గ్రామనికి చెందిన అల్లెం భద్రమ్మ గారు స్వర్గస్తులైనారని తెలుసుకోని వారు మనసు చెల్లించిపోయి ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయాలని దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్షక రాజు యువసేన ఆధ్వర్యంలో అల్లెంభద్రమ్మగారి యొక్క కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ మీకు అండగా



ఉంటుందని చెప్పారు రేపు అనగా4 -4-2025 శుక్రవారం రోజున అల్లెం భద్రమ్మ గారి దశదిన కర్మలు ఉన్నందున కాచినపల్లి ఆటో యూనియన్ తరుపున 50 కేజీలు రైస్ బ్యాగ్ అందుచేత చేయుతగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్షిక రాజు 25 kgల రైస్ బ్యాగును వితరణగా ఆర్థిక సహాయం అందజేశారు గ్రామంలో సేవా కార్యక్రమాల్లో ముందుండి ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ ఊకే లక్ష్మి అల్లెం రవికుమార్, బచ్చల ఎర్రయ్య బచ్చల పెద్దఎరయ్య, కొట్టెం ఐలయ్య ,బచ్చల దెసులు, చింత వినోద్ , బచ్చల వెంకటేష్,అల్లెంరాంబాబు,గ్రామ పెద్దలు యువకులు

# ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని డిమాండ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ ఏప్రిల్4

మహబూబబాద్ పట్టణ పరిధిలో ఆర్టీసీ డిపో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ తో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మహబూబాబాద్ డిపోలో రిటైర్ ఉద్యోగుల ఆధ్వర్యంలో డిపో ఎదుట గేటు ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి విశ్రాంతి ఉద్యోగులు పట్టాభి లక్ష్మయ్య, గూడెల్లి బిక్షపతి, మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న 2017 ఏరియర్స్ వెంటనే చెల్లించాలని, 2022 నుండి రావలసిన లీవ్ ఎన్కాష్మెంట్ వెంటనే



ఇప్పించాలని, సిసిఎస్ బకాయిలు చెల్లించాలని, రిటైర్ అయిన వారికి అదే రోజు ఇవ్వాల్సిన గ్రాజిటీ ఇవ్వాలని, అదేవిధంగా ఆర్టీసీ కార్మికులకు పెన్షన్స్ సౌకర్యం లేనందున అందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని మరియు ఫ్యామిలీ పెన్షన్ స్కీమ్ ఇబ్బందులు తొలగించి అయ్యర్ పెన్షన్ అమలు పరచాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముత్తయ్య, మాచర్ల సుధాకర్, రంజాన్, హరికుమార్, బి ఎన్ రావు, ఉమామహేశ్వర్, ఏ. వీరాచారి, రాజమల్లు, పుల్లారెడ్డి, కోటయ్య, బ్రహ్మయ్య, జగన్ కిష్టయ్య,వెంకన్న,100 మంది విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరము ఎండి కి పంపాల్సిన వినతిపత్రం డిపో మేనేజర్ గారికి ఇవ్వడం జరిగింది.

# తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్ల సాధనకై ఘట్కేసర్ చేరుకున్న బస్సు యాత్ర

## -ఘనస్వాగతం పలికిన మేడ్చల్ జిల్లా ఉద్యమకారుల ఫోరం చైర్మన్ మారం లక్ష్మారెడ్డి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
జనసముద్రం న్యూస్ (ఏప్రిల్.04)

ఘట్కేసర్ టౌన్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో చేపట్టిన ప్లీనరీ సందర్భంగా ఉద్యమకారుల డిమాండ్ల సాధనకై బస్సు యాత్ర హైదరాబాదు నుండి యాదాద్రి వరకు సాగనున్న ఈ బస్సు యాత్ర శుక్రవారం రోజున ఘట్కేసర్ చేరుకున్న సందర్భంగా ఘనస్వాగతం పలికిన మేడ్చల్ జిల్లా ఉద్యమకారుల ఫోరం చైర్మన్ మారం లక్ష్మారెడ్డి.ఈ సందర్భంగా మారం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈనెల 21 సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ సితాఫల్ మండి




సికింద్రాబాద్ నందు నిర్వహించ బడుతుంది.ఆ ప్లీనరీలో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఇచ్చిన హామీ 250 గజాల ఇంటి స్థలము 25 వేల పెన్షన్ను తక్షణమే అమలు చేయాలని.ఒక కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమకాలను ఐడి కార్డులు ఇవ్వాలని ప్లీనరీలో మన డిమాండ్లను ప్రభుత్వానికి తెలిసేటట్టు ఉద్యమకారుల గొంతుకను నిర్మించాల్సిందిగా మనవి చేస్తున్నానన్నారు.కావున తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్క ఉద్యమకారుడు ప్లీనరీలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.
ఈకార్యక్రమంలో బచ్చు నగేష్ గుప్తా,రేసు లక్ష్మారెడ్డి, ములుగురంజంగయ్య,కమలాకర్,ఎండి.సిరాజ్, బచ్చు ప్రమోద్ గుప్తా,పల్లె విజయ్ గౌడ్,పెద్ద ఎత్తున ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

## ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 4

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ విద్యార్థి ఫెడరేషన్( ఎస్ఎఫ్ఐ ) తెలంగాణ రాష్ట్ర 5 వ మహాసభలను 2025 ఏప్రిల్ 25,26,27 తేదీలలో ఖమ్మం నగరంలో జరిగే ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు అన్నారు.. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాసభల పోస్టర్ను ఆవిష్కరించారు.. .ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉందని, రాష్ట్రంలో నిత్యం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణలో పోరాడుతుంది అని అన్నారు.. విద్యారంగంలో కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ, కేంద్రీకరణ, వ్యాపారీకరణకు వ్యతిరేకంగా అనేక మిలిటెంట్ పోరాటాలను రాష్ట్ర వ్యాప్తంగా నడిపిస్తుందని నూతన విద్యాసంస్కరణలు పేరుతో విద్యరంగంలో తీసుకు వస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, విద్యార్థులందరిని ఐక్యం చేసి దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నడుపుతుందని అన్నారు... ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న పాలకులు విద్యను అంగడి సరుకుగా మార్చి అణగారిన, పేద




వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు ఆధునాతన విద్యావిధానం పేరుతో విద్యలో సమూల మార్పులు అంటూ నూతనవిద్యావిధానం-2020 తీసుకువస్తుందన్నారు. విదేశీ యూనివర్సిటీలను దేశ విద్యరంగంలోకి అనుమతిస్తూ కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలను విద్యారంగంలోకి ఆహ్వానిస్తున్నారు... నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టే విధానాలు అమలు చేస్తుందని రాష్ట్రంలో పెండిరగ్ స్కాలర్షిప్స్ ఫీజురీయంబర్స్ విడుదల చేయాలని, సంక్షేమ, గురుకుల వసతిగృహాలకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, స్వంత భవనాలు నిర్మించాలని పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యలు పరిష్కారం చేయాలని నిరంతరం పోరాడుతుందన్నారు.. కేవలం పోరాటాలు కాకుండా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందని ఖమ్మంలో వరదలు వచ్చిన సందర్భంలో వాలంటీర్లుగా సేవలు అందించింది అని అన్నారు.. కరోనా సందర్భంలో రెడ్ వాలంటీర్లు పేరుతో ఐసోలేషన్ కేంద్రాలలో సేవలు అందించింది అని అన్నారు.. కరోనా బాధితులకు భోజనాలు అందించి సేవ కార్యక్రమాలు నిర్వహించింది. విద్యార్థులలో సృజనాత్మకతను పెంచేందుకు, అనేక అంశాలపై అవగాహన సదస్సులు, మహిళల రక్షణకై సదస్సులు, టాలెంట్ టెస్టులు, రక్తదాన శిబిరాలు, శ్రమదానాలను నిర్వహిస్తుంది. విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపు కోసం జాతీయోద్యమ వీరుల జయంతులు, వర్ధంతుల సందర్భంగా సెమినార్లు, బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. శ్రమ సంస్కృతి లో భాగంగా కార్మికుల, వ్యవసాయ కార్మిక, రైతాంగ పోరాటాలలోనూ పాల్గొంటూ వారికి మద్దతుగా నిలుస్తుంది. సమాజ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న కులం పోవాలని, కులనిర్మూలన, కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాడుతుంది. మతసామరస్యం, ప్రజాస్వామ్యం లాంటి రాజ్యాంగ విలువలకు ప్రాధాన్యత ఇస్తూ, వాటి పరిరక్షణకై పాటుపడుతుందన్నారు. భవిష్యత్తు తెలంగాణ రాష్ట్ర విద్యారంగ పరిరక్షణకు, విద్యార్థి పోరాటాలకు దిక్సూచి కానున్న ఎస్ఎఫ్ఐ 5వ తెలంగాణ రాష్ట్ర మహాసభలను విద్యార్థులు, మేధావులు, సామాజిక వేత్తలు అందరూ కలిసి జయప్రదం చేయాలనీ అన్నారు..ఈకార్యక్రమంలోఎస్.ఎఫ్.ఐమహబుబాబాద్ పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్,జిల్లా నాయకులు మహేష్,వినోద్,ప్రమోద్,ప్రకాశ్,పంకాజ్ ,ప్రమీల, వినీషా పాల్గోన్నారు

# అక్రమ నిర్మాణదారుల నుండి ధన దాహార్తిని తీర్చుకోవడంలో ఉన్న శ్రద్ధ తాగునీటి సమస్యను పరిష్కరించడంలో కమిషనర్ వీరారెడ్డికి లేదు

**- ప్రజల దాహార్తిని తీర్చడంలో పోచారం మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి నిర్లక్ష్యంపై మాజీ వైస్ ఎంపీపీ కర్రె జంగమ్మ విమర్శనాస్త్రాలు**
**- కాచవాని సింగారంలో తాగునీటి కష్టాలు తీర్చాలని కమిషనర్ కు విన్నవించిన నేటికీ కనీస చర్యలు తీసుకోలేదన్న కర్రె జంగమ్మ**
**- మహిళలతో పోచారం మున్సిపాలిటీని ముట్టడిస్తామని జంగమ్మ హెచ్చరిక**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.04)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-

పోచారం మున్సిపాలిటీ కాచవాని సింగారంలో తాగునీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నారని, వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని పోచారం మున్సిపాలిటీ కమిషనర్ వీరారెడ్డిని అనేకమార్లు కలిసి విన్నవించి ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపానపోవడం లేదని అధికార పార్టీ నాయకురాలు, ఉమ్మడి ఘట్కేసర్ మండల మాజీ వైస్ ఎంపీపీ కర్రె జంగమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు.తాగునీటి సరఫరా నిలిచిపోయిప్రజలుతీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నారనిఆమెఆవేదన వ్యక్తం చేశారు.అక్రమ నిర్మాణదారుల నుండి డబ్బులు వసూలు చేస్తూ తన ధన దాహార్తిని తీర్చుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజల మంచినీటి సమస్యను పరిష్కరించడంలో లేదన్నారు.వెంటనే సమస్యపై దృష్టి సారించి పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.లేనిపక్షంలో కాచవాని సింగారం మహిళలతోపోచారం మున్సిపాలిటీని ముట్టడిస్తామని



ఆమె హెచ్చరించారు.

# రోడ్ల పై ధాన్యం పోయకుండా రైతులు సహకరించాలి...

## హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్..

జనసముద్రం న్యూస్:(ఏప్రిల్ 04) హుజురాబాద్.
హుజురాబాద్ మండలంలో పలు గ్రామాలలో వరి కోతలు మొదలయ్యాయని,రైతులెవ్వరు కూడా రోడ్లపై వరి ధాన్యాన్ని ఆర పోయకుండా ప్రమాదాలు జరగకుండా సహకరించాలని హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్ రైతులను విజ్ఞప్తి చేశారు.శుక్రవారం మండలంలోని రైతులను ఉద్దేశించి తన కార్యాలయంలో మాట్లాడారు. రైతులు రోడ్లపై దాన్యం పోయడం వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు.రాత్రిపూట వాహనాలు నడిపే వాహనదారులకు ధాన్యం కనిపించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. గతంలో రోడ్లపై ధాన్యం పోయడం వల్ల చాలా ప్రమాదాలు జరిగి ప్రాణా నష్టం కూడా జరిగిన సంఘటనలు మర్చిపోకూడదని అన్నారు. దయచేసి రైతులు ఎవరు రోడ్లపై ధాన్యాన్ని అర పోయవద్దని ఆయన సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం..

జనసముద్రం న్యూస్:(ఏప్రిల్ 04)హుజురాబాద్.
హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం చెందాడు.పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. వరంగల్-కరీంనగర్ జాతీయ రహదారిపై వెళ్తున్న ద్విచక్ర వాహనదారున్ని గుర్తు తెలియని వాహనం ఢీకొడంతో ద్విచక్ర వాహనదారుడి తల నుజ్జునుజ్జు అయి అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. ప్రమాదంలో మృతుడి తల నుజ్జునుజ్జు కావడంతో గుర్తుపట్టనట్లు ఉందని తెలిపారు. పూర్తి వివరాలు



తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సిఐ తిరుమల గౌడ్ తెలిపారు.

# మోడల్ స్కూల్ 13వ వార్షికోత్సవం

జనసముద్రం న్యూస్
చిన్న శంకరంపేట మండలం మార్చి 4 మెదక్ జిల్లా శంకరంపేట పట్టణంలోని మోడల్ స్కూల్ లో పాఠశాల ప్రిన్సిపాల్ వాణికుమారి ఆధ్వర్యంలో13వ వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. విద్యార్థినిలు వార్షికోత్సవంలో ఆటపాటలు నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వాణికుమారి ఉపాధ్యాయుల బృందం, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, మజి ఉపసర్పంచ్జీవన్,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# సరస్వతిదేవి విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు





జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 4
బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.

భద్రాచలం డివిజ న్.దుమ్ముగూడెం మండలం, లక్ష్మినగరం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన చదువుల తల్లిసరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారి చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు.
సరస్వతి మాత అనుగ్రహంతో విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే వెంకట్రావు ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మండల అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం.

**- రైతుల సంక్షేమమే సహకార సంఘాల లక్ష్యం...**
**- రైతుల అభివృద్ధి ధ్యేయంగా సంఘాలు పనిచేస్తాయి...**
**- సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 4

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యులై ఉండి ప్రమాదవశాత్తు మరణించిన రైతు కుటుంబ సభ్యులకు ఈ రోజు సంఘ అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి గారు 50 వేల ఆర్థిక సాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే సహకార సంఘాల ముఖ్య ఉద్దేశమని, రైతుల అభివృద్ధి ద్యేయంగా సొసైటీలు పనిచేస్తాయని అన్నారు. అలాగే 59 సంవత్సరాలు లోబడి ఉన్న రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యత్వం ఉండి రుణాల పొందిన రైతులు ఎవరైనా అనుకోకుండా ప్రమాదవశాత్తు లేదా అనారోగ్యంతో మృతి చెందితే వారికి డిసిసిబి



ఖమ్మం వారి సౌజన్యంతో సంరక్షణ సంక్షేమ నిధి (గ్రూప్ ఇన్సూరెన్స్) ద్వారా మరణించిన కుటుంబానికి భరోసాగా 50 వేల రూపాయలు అందిస్తామని అందులో భాగమే బాలాజీపేట గ్రామానికి చెందిన యువరైతు ఎర్ర వెంకటేష్ మరణించగా వారి భార్య ఎర్ర మమత కు ఇన్సూరెన్స్ 50 వేల రూపాయలు అందిస్తున్నామని అలాగే ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్ సంఘ సిబ్బంది,సంఘ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ

## -ప్రారంభించిన తంగళ్ళపల్లి రవికుమార్,ఎలిమినేటి కృష్ణారెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.04)
జనసముద్రం న్యూస్ భువనగిరి:

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం భువనగిరి మండలంలోని మన్నేవారు పంపు గ్రామంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్,భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండ్ల నర్సిరెడ్డి,మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు రంగదేవి రవి,మాజీ ఉపసర్పంచ్ ఎంపల్ల భానుచందర్ రెడ్డి,నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.